# తిమిరరేఖలు

శ్రీకాని నిబిడ నిరాశావృత జీవిత వాతావరణంలో ఆశాకిరణ ప్రసరణ జరిగింది అతని యింట్లో అనసూయ అడుగు పెట్టిన మొదటి రోజు నుంచే. గత జీవితమంతా కావుల్లేని విరుల్లా, హాసంలేని అధర సౌందర్యంలా దిగులుగా నిరుత్సాహంగానే దొర్లి పోయింది. అనసూయతో అతని సాంగత్యాలు అంత తక్కువ జరుగక పోయినా మక్కువ మధురత తోల్సాలేదు. ఆమె వచ్చిన తరువాత మొదటి పండుగే దీపావళి. దీపావళి వస్తుందంటేనే ఉత్సాహం ఉప్పొంగి పోతుంది. రంగురంగుల మతాబుల కాంతి. వింత వింత ముత్యాలు. రకరకాల పేల్పులు. పిల్లల "దిబ్బు దిబ్బు దీపావళి" గీతాలు. మేను పులకరిస్తుంది. ముత్యాల కాంతిలో మెరిసే అనసూయ కండ్ల కదలికను అనూయతో చూడాలని ఆశిస్తూ ఉండేవాడు. కప్పగంతులుగీసి కితకితలు పెట్టి దొడ్డో దొర్లించగాల్యాలని కలలు కనేవాడు. ఎంతో విరహాన్ని అనుభవించిన తరువాత గాని అనసూయ అందుబాటులోనికి రాలేదు. అందుకే అతనిలో ఇన్ని ఆశలు పేరుకు పోయాయి. ఇప్పుడు దొంతర్లు దొంతర్లుగా లేచి వస్తున్నాయి. ఎంత కాలం కలిసిఉన్నా ఒకసారైనా ఒకరిమీద మరొకరికి కోపం—తాపం కలుగ లేదు. కలుగుతుందని అనుకోవడం కూడా అబద్దే. ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్నారనే అనుకుంటూ ఉన్నారు. ఇలాగే గడుస్తున్న రోజులు అంతరాయ రహితంగా పోతున్నాయి.

అనసూయ అంతగా చదువుకోక పోయినా మిడిమిడి జ్ఞానంతో కంటికి దొరికిన ప్రతి అక్షరాన్ని చదివే ఆసక్తి మాత్రం కలది. అతనికి మొదట పల్లెపిల్లను పెళ్ళి చేసుకోవడానికి మొనకంబ వేసిన హృదయం యిప్పుడు కొంత తృప్తిని చేకూరుస్తోంది.

అతను యింటికి రావడం కొంత ఆలస్యంగానే జరిగింది. దీపావళీ సౌరభం అతని యింట్లో కూడ వ్యాప్తమైంది. తోరణాలున్నాయి. దీపాలున్నాయి. టపాకాయలు పేలుతున్నాయి సిసింద్రీలు అల్లరి చేస్తున్నాయి. ముత్యాలు కురుస్తున్నాయి. అతనికి ఏదో తక్కువైందని తోస్తుంది. అదేదో తెలియడం లేదు. అతన్ని ఆలోచన ఆక్రమించింది. తరుగుదల కనిపించడం లేదు. తక్కువైన సామగ్రిలో అనసూయ వికసిత వదనం ఒకటని మాత్రం తెలుసుకోగలిగాడు. అది ఒక్క జేతున్నా తక్కినవి లోపించినా అతని కా వాతావరణం సౌందర్యంగానూ, శోభావంతంగానూ తోచేది. దీన్ని గురించిన ప్రస్తావన బయట ఏం లేదు.

భోజనాలు ముగిశాయి. తీపిసామాన్లు, తేనెలపాకులు, తాంబూల సామగ్రి పళ్ళెరంతో ప్రత్యక్షమైన అనసూయ ముఖపద్మానికి చంద్ర సందర్శన మైనట్టుంది. దేన్ని అతడు సహించలేడో అదే సంభవించింది. ఆ రాత్రి దీపావళి కాకపోయినా సంతోషంగా గడిచేదేమో ననుకుంటున్నాడు కావలిసినవన్నీ కొన్నాడు. కోపం దేనికో గ్రహించలేక పోతున్నాడు అన్నీ సవ్యంగానే జరిగి పోయాయి. నిరుత్సాహంగా, సంభాషణా

## 'శేష'

రహితంగా మాత్రం జరిగింది. కారణం కదప లేకుండా ఉండలేక పోయాడు.

ఆ మెకోపం మరింత అధికమైంది. గుడ్ల మట్టా నీళ్లు చేరాయి. పెదవులు కదులుతున్నాయి. మాట బయటికి రావడం లేదు. గద్గదికంగానే "పిల్లలున్నా పాడు బుద్ధులే! శాపరాలు చేసుకుంటూ పరాయి మగాళ్ళకు ఉత్తరాలేమిటో ..." అని— ఒకత్తె. "నా కిప్పుడో చిన్న చిట్టితల్లి—రెండో నెల—యేడుపు మట్టును ఇల్లెగరకొట్టేస్తోంది. మొహం, కళ్లూ నా పోలికే" అని —ఇంకొకత్తె ఇంకోలా— అంటూ — నాకు మొదటినుంచీ అనుమానంగానే ఉంది. అంత వయస్సు వచ్చిన మగవాళ్ళను నమ్మమన్నా దెవరు? అనీ సాగుతోంది ఉపన్యాసం.

ఆతనికి తెలియని విషయాల్లా ఎదురుగా ఉన్న ఉగ్రాకిని చూస్తున్నాడు.

"ఆ ఉమనో, శారదనో చేసుకుంటే సరి పోయేది. అంత బాధ నాకు సహుతుంటే ఏ కాడ మీమాటలున్న నన్ను కట్టుకుని ఆనందిస్తూ తో క్రుళించడ మందుకు?"

ఈసారి అతడు నవ్వేను ఆపుకోలేక పోయాడు. గది నాలుగు మూలలా వెతికి ఉత్తరాల గుత్తిని తీసి ముందుంచాడు.

అందులో—

మిత్రశ్రీ———కి,

ఏ చరిత్రాత్మక వన్నివేశాన్ని కలయ జూచినా, ఏ జీవిత పరిణామాన్ని తరచి జూచినా ఒక హృదయం మరో హృదయం పొందే బాధ, నిరీక్షణ—జీవిత పర్యవసానం తెనుదృక్పథం పూల బాటల్లోనే నిలిచిపోవాలనే నిర్మించుకున్న ఆశా సౌధాలు, ఊహాగానాలు, ఆశలు ఆశలుగానే నిలిచిపోవడం—అనూల్య జీవితాలు బాధలతో వేదనతో క్రుంగి క్రుళించి పోవడం కంటికి అద్దంలా కన్పిస్తున్నాయి. గుంటూరునుంచి ఒక లేఖైనా రాలేదంటే నేను ఎంతగా నిరీక్షించి నిస్పృహ చెందానో నిజంగా వసంతపు వేడుకలు పన్నగిలి పోతుంటే కోకిల కార్చే కన్నీటిధార సాక్షి... కాని—సమయానికి నీనుంచి జాబు రావడం—బరువుతో వాడి క్రిందకు దిగజారి పోతున్న నా హృదయానికి ఒక్కసారిగా రెక్కలు ఉండి కూడ నేలపై తిరుగాడే విహంగానికి చల్లటి మలయమారుతం వీచగానే కలిగే సంచలనాన్ని పొంది అది రివ్వున ఎగిరి గగన వీధిని అందుకునే తియ్యటి మధురానుభూతిని చవిచూపింది. ప్రకాశ్ నుంచి ఉత్తరం నేడే వచ్చింది. చాల బాధగా, ఒంటరి జీవితం అతి విపత్కర పరిస్థితుల్ని, ఘన పరిణామాల్ని కలుగజేయడానికి ప్రయత్నిస్తోందట....

ఇంక శలవు—ఉమ.

★

శ్రీ..................వారికి.

"నేనే గాయిటు జాగాలలు చేస్తూ ఎగనప్రోసి వదీ మంటూ" ఒక కవి మిత్రుడన్నాడు. అశాంతికి తావివ్వటం, దానికి దోహదం చెయ్యడం ధీరత్వం కాదు. కాని యీ మంటే "మధుకీల" అయితే చల్లారదు. చల్లార కూడదు.

ఒక మహాకవి, ఒక ప్రాణమిత్రుడు, ప్రియ సోదరుడు, ఒక శ్రేయోభిలాషి — ఇన్ని హోదాలతో మీరు వ్రాసిన ఉత్తరంలోని ప్రతి వాక్యమూ నన్ను ఉద్రేకపరచి బాగించింది. జీవితానికి మార్గదర్శకమైన ఉత్తమ సలహాలు సున్నితమైన భావాలలో రాసేరు మీరు. మీ ఉత్తరం ఒక చక్కని కావ్యం అంటానికి సాహసిస్తాను.

హృదయంలోంచి బొంతటగి పొంగివచ్చే భావము లేక బాధ ఎన్ని ఎ గాధ గా ఆ ఒకింతో ఒకమి చెప్పుకున్నా వినుగు కలగటం



చేతుల్లోంచి పుత్తరాలన్నీ క్రిందకు తోసేసింది అనసూయ

అసంభవం — చెత్త బొత్తాయిని కాదుగా మునది. ఉంటాను.

శారద.

★

ఏమండీ!

ఇక నా సంగతి — మామూలే. వంతెన మీద నుంచి నడిచే రైలు బండి లాగా వసంత్ అది జీవితం.

మార్పు కావాలంటుంది మనస్సు. జీవితం ఎప్పుడూ ఒకే రకంగా గడుస్తుంటే, ఎప్పుడూ ముసుగు పట్టి వాన కురుస్తున్నట్టుంటుంది. కాని తప్పదు.

హృదయాన్ని చ్చే కొత్త మిత్రులు—అంటే అసలు హృదయం ఉన్న వాళ్లు కొందరు కష్టాలను నాతో చెప్పుకుంటారు. నిజంగా జాలి కలిగి సానుభూతి చూపుతాను. కాని నా హృదయంలో ప్రతివానికి యివ్వటం నా చేత కాదు. ఇన్నాళ్ళున్నట్టు కనబడడం అంటేకంటే చేత కాదు—నిరాకరిస్తే పడే బాధ తెలుసు గనుక. దగ్గరకు వచ్చిన కొన్ని పెదవుల్ని ఆహ్వానిస్తాను. ఆదరిస్తాను. అంతమాత్రం చేత కామం లేదు, ప్రేమా లేదు. బహుశః శ్రీకృష్ణుడు అస్ఖలిత బ్రహ్మచారి ఏమో!

ఈ మబ్బులూ, మెరుపులూ, చినుకులూ, పచ్చనిగడ్డీ, వాన బరువులో వంగే చెట్లు ఆకులూ, చూస్తుంటే మళ్ళీ మనస్సు కలవర పడుతూ ఉంటుంది.

దాగిన మూగభావాలు మాట్లాడడం ఆరంభిస్తున్నాయి. ఎవరెవరో జ్ఞాపకం వచ్చి— ఏరి?—అని ప్రశ్నిస్తుంది హృదయం—ఏరీ? అని మళ్ళీ అంతరాంతరాల్లోంచి సమాధానం. ప్రయాణం చేస్తున్న ఎడారి ప్రయాణికునికి "హో" అంటే "హో" అని ప్రతిధ్వనించినట్టు.

రానివాళ్ళూ, రావటానికి అవకాశాలు లేనివాళ్ళూ కావాలి—ఎలా వస్తారు చెప్పండి. ఎవరో, ఎప్పుడో నాతో అన్నట్లుగా—చంటిబిడ్డ చందమామ కావాలని పట్టుబడితే అమ్మ ఏం చేస్తుంది?

ఇంకొక్క విషయం—నాకిప్పుడో చిన్న చిట్టితల్లి. రెండో నెల, యేడుపు మట్టుకు ఇల్లెగరకొట్టేస్తోంది. మొహం, కళ్ళూ నా పోలికే.

శారద.

మిత్రశ్రీ..................కి,

వ్రాసిన జాబు చేరింది. విషయాలు అవగాహన మైనాయి. సంచిక దొరకలేదని వ్రాశావు. అంచేత దాని కాపీ పంపుతున్నా. ప్రకాశ్ కూడ అలానే వ్రాశాడు. దాన్ని చదివి అక్కడకు పంపు. ఇక్కడ జీవితం అదో మాదిరిగా ఉంది.

మళ్ళీ అమ్మాయేనా అని వ్రాశావు. ఇంకా ద్వితీయ సంచిక వెలువడలేదు. ప్రెస్సులో ఉంది. వచ్చేనెల్లో విడుదల. అప్పుడు చూడాలి దాని ఫలితం. అంతవరకూ ఇది మిత్తమని చెప్పలేం. శ్రీమతి ఎప్పుడు దయ చేస్తారు? డిశంబరు వచ్చేస్తోంది. చలి! చలి!!

కలవు—ఉష.

★

శ్రీ... కి,

నాకు వారంరోజుల నుండీ మీరు జ్ఞాపకం వస్తున్నారు. మనస్సు బెంగ బెంగగా ఉండడం ఆరంభించింది. ఇంతలో పనుగూనికి మీ ఉత్తరంలోని ముత్యాలలాటి అక్షరాలూ, తియటి మీ మాటలూ, కొంత ఉపశమన మిచ్చాయి.

నేను సైలెంట్ సఫరర్ని. మూగబాధ అనుభవిస్తుంటాను. ఒక ప్రియమిత్రుణ్ణి ఎడబాటు పొందినప్పుడు, ఒక ప్రియురాలు లేని నేరాన్ని కల్పించి ముఖం చిట్లించినప్పుడు, ఒక అధికారి తన కోపాన్ని ఎదుటివాళ్ళపై

పులిమినప్పుడు—ఇవి చిన్న విషయాలు అను కోండి—జీవితంలో కలిగే అనేక ఘట్టాల్లో నేను పైకి ఉబకనీయని మూగబాధ అనుభవిస్తూ ఉంటాను. మీ సంగతి తలపుకొచ్చినప్పుడూ ఇంతే.

ఇక మీ అశాంతి విషయం. ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడ చలించని మీ మనస్సును అశాంతిగా ఉందంటే నాకు ఆశ్చర్యం కలిగింది. గోహిణి ఇచ్చిన గాడ్పులు—గ్రీష్మ వెన్నెల—మల్లెపూలు—నైట్ క్వీన్ల సౌరభం—ఒంటరితనం—ప్రయాణపు బడలిక—ప్రయాణంలోని మధుర దృశ్యాలు. ఎప్పటికీ తీయని స్మృతులు—ఇవన్నీ అశాంతి నీయక శాంతి నిస్తాయండీ! అయితే, యీ అశాంతి తాత్కాలికం మాత్రమే.

సుమారు అయిదారు వందల రోజులు కలిసి మెలిసి తిరిగిన విషయాలు, మీ నవ్వు ముఖం, మన అల్లరు—ప్రతి పార్కు—వంతెనదగ్గర, పాతగుడి దగ్గర ఆ యిళ్లూ—చూసినప్పుడల్లా మీరు నా ప్రక్కన, నా కళ్ళకేసి చిలిపిగా నవ్వుతున్నట్టే ఉంటుంది.

మీ సంగతి ఎలా ఉన్నా మీ ఎడబాటు నిజంగా నాకు దురదృష్టమే. ఇదివరకు వ్రాశానేమో (వ్రాయగలను గాని ఎదుట అన లేనుగా) మనస్సులో పడుతున్న ఒక బాధకు శాంతి కలగాలన్నా, ఒక సమస్య విడిపోవాలన్నా, ఒక సంతోష వార్త వెలిబుచ్చాలన్నా, ఒక రహస్యాన్ని చెప్పుకోవాలన్నా మీరే నాకు పట్టుకొమ్మలాగ, మీ నిష్కల్మష హృదయంతో, నవ్వు మాటల్తో నాకు కనబడే వారు.

మీరు కనపడినప్పుడల్లా, జ్ఞాపకం వచ్చినప్పుడల్లా కలిగే భావాలు రాయాలంటే ఎంత గ్రంథమౌతుందో!

మీ అశాంతి విషయం వ్రాస్తున్నా—తాత్కాలిక అశాంతులకు తావివ్వకండి. దానిని వృద్ధిచేసుకొని పిచ్చివారు కాకండి. నిరాశావాదులుగా మారకండి. "డెడ్ ఎస్టర్ డే అండ్ నెవర్ ఎండింగ్ టుమారో" అని లెక్క చెయ్యకండి. మీకు యీ అశాంతి ఎక్కువ కాలం ఉండదు.

ఒకప్పుడు ఎప్పుడో నా....విషయంలోనే ఆనే బాగా జ్ఞాపకం చిన్న కలతలో రైలు కిందపడి ఆ ఉక్రోశం తీర్చుకుందామని ఎంతో ఆ వేదన అనుభవించిన ఒక వెర్రి ఆలాపన.

మీ శారద.

ఇంకో ఉత్తరం తిరగెయ్యబోతుంటే అనసూయ ఓర్పును తక్కువ చేస్తున్న హృదయ పరిభ్రమణాన్ని గ్రహించుకోలేకపోయింది. చేతుల్లోంచి ఉత్తరా లన్నింటినీ క్రిందకు తోసేసింది.

అతడు ఏం మూర్ఛ చెందకుండా ఎలా ఉండగలిగాడో మాత్రం ఆశ్చర్యంగానే ఉంది ఆమెకు. ఇంత తేలిగ్గా సందేహాలకు గురి అయిపోతూ తుపాన్లు రేపుకుంటూ సుడి గాలుల్లో చిక్కుకుని ఉపశమన మంటే దూరంగా పోయే స్త్రీ హృదయ సందోహాన్ని తలచుకుపోతూ సంక్షోభంలో మునిగినట్టుగా కన్పిస్తున్నా డతడు. అతని నిశ్శబ్దత మరింత సంకోచానికి దోహదమైంది.

ఆ రాతిరి జాతరౌతుందేమో నన్నే అను మానం అతనికి అధికమైంది. నాటిక సుఖాంతం చేద్దామనే నిశ్చయం అతని లోనికి చొచ్చుకొచ్చింది. ముంజేతిని ముద్దు పెట్టుకుంటూ సందిట్లో చేర్చుకున్నాడు. సంచలన రహిత ప్రతిమలా ఇమిడింది. ఉత్సాహంలేదు. ఉత్తేజం లేదు. సవ్వడిలేదు. చిరునవ్వు లేదు.

"ఇంతలోనే ఇంత అనుమానం ఎలా కలిగిందో!"

మౌనం మాత్రమే అతని ప్రశ్నకు సమాధానమైంది.

"వాళ్ళిద్దరూ—వీళ్ళిద్దరూ" అంటూ ఎదురుగా ఉన్న ఫొటోలో వేలెత్తి చూపించడం ఆమెకు నమ్మకం కలిగించలేదు.

అతని కళ్ళలోకి యింకా అనుమానంతోనే ఆమె చూస్తూ, "ఆ మగవాళ్లు ఇద్దరూ శారదా, ఉషా ఎలా అవుతారు? అంత వెర్రి దాన్నా నేను" అంది.

"ఉష, శారద అని ఆడవాళ్ల పేర్లతో పత్రికల్లో కథలు రాస్తుంటారు. అలాగే ఈ ఉత్తరాలూ వ్రాశారు."

ఇంకా నిశ్శబ్దమే—అయినా అతని ముఖం లోకి మాత్రం ఆమె చూడలేకపోయింది. అతని కథల పిచ్చి, పుస్తకాల పిచ్చి ఆమెలో నమ్మకాన్ని కొద్ది కొద్దిగా చేర్చగలిగాయి.

"ఆ—నా ప్రక్కగా కూర్చున్న ఆ పిల్లల తల్లులే! మగలతో కాపురాలు చేసుకుంటూ పరాయి మగాళ్లకు ఉత్తరాలు వ్రాసేవాళ్లు.


"పోదురు. ఇంకా వేళాకోళం చెయ్యాలి. సంగతి యిదని మొదటే చెప్పితే యీపాటికి సగం నిద్రపోయేవాళ్ళం" అంటూ దీపం తగ్గించి పరుపుపై చేరింది ఆమె.

చీకట్లను చీల్చుకుంటూ చుక్కల పక్కకు చేరుతున్నాయి తారాజువ్వలు. తిమిర రేఖల్ని మటుమాయం చేస్తున్నాయి వెలుగు పువ్వులు. తలుపులు మూయబడ్డా పేల్పులు పదిలంగా వారి కర్ణద్వారాలను చేరుకుంటున్నాయి.

రంగు రంగుల మతాబుల కాంతి. వింత వింత ముత్యాలు. రకరకాల పేల్పులు. పిల్లల "దిబ్బు దిబ్బు దీపావళి" గీతాలు మరోసారి స్మృతిపథంలో పడుతుంటే ఆ దంపతుల కనురెప్పలు ఆనంద బాష్పాలతో, నిదుర బరువులతో కనుపాపల్ని దాచుకున్నాయి. ఏవేవో మృదు మధుర స్వప్నసీమల్లో దీపావళి శేషనిశీథిని సమాప్తం చేస్తారో వారెవరూ? ★


చర్మ బాధల కన్నిటికీ

సైబాల్



చర్మవ్యాధుల న్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనిరైయి త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధి చెందినది:

రమణీస్ బేబి గ్రైప్




తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్,

బరంపురం (గంజాం), బొంబాయి.